

నీలగిరికొండల్లో నల్ల చిరుత
3 లో..

# నేటి ప్రభాత సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


రిపోర్టర్లు కావలెను
పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నేటి ప్రభాత సూర్య తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి రిపోర్టర్లు కావలెను.
అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం.
మరిన్ని వివరాలకు సంప్రదించగలరు.
9100900918
9100900931

ప్రచురణ : హైదరాబాద్ | ఎడిటర్ : పోలగోని రాజేశ్ | ఆదివారం | 20 - 07 - 2025 | సంపుటి : 1 | సంచిక : 48 | పేజీలు : 8 | వెల : 4/-

# ఇంటిపోరు..?

- అన్ని పార్టీల్లోనూ ఇదే తంతు
- తెలంగాణలో వింత రాజకీయ పరిస్థితి
- రేవంత్ రెడ్డికి రాజగోపాల్ రెడ్డి సెగ
- బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు
- బీజేపీలో బండి వర్సెస్ ఈటల
- స్థానిక ఎన్నికలు అందరికీ సవాళ్లేనా?





(నేటి ప్రభాత సూర్య-పొలిటికల్ బ్యూరో)

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో ఓ వింత పరిస్థితి కనిపిస్తోంది. సాధారణంగా ఒక పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని మరో పార్టీ అవకాశంగా మల్చుకొనే ప్రయత్నం చేస్తుంది. కానీ అన్ని రాజకీయ పార్టీలలో ఇలాంటి పరిస్థితియే ఉంటే ఎవరికి మేలు అన్నది చెప్పలేని పరిస్థితి. తాజాగా తెలంగాణ రాష్ట్రంలోని అన్నిప్రధాన పార్టీలలో ఇంటిపోరు మొదలైంది. అధికార కాంగ్రెస్‌తోపాటు విపక్ష బీఆర్ఎస్, బీజేపీలలో ఇదే తంతు కనిపిస్తోంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో సత్తా చాటాలని భవిస్తున్న ఈ ప్రధాన పార్టీలకు సొంత

మిగతా 2వ పేజీలో..



## డేటా సేకరణ కాదు
# మెగా హెల్త్ చెకప్

- కులగణనతో బిసిల అభ్యున్నతి.. సామాజిక న్యాయం
- తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా సిఎం అభివర్ణన
- ప్రభుత్వానికి నివేదిక అంద చేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :

రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ– ఎంసీహెచ్ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ.. కొత్త పాలసీలతో పాటు ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ– ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగినసమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి,

మిగతా 2వ పేజీలో..



## హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

2 లో..

తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు.



## పదేళ్లు సీఎంగా రాసుకున్నారా?

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం
- కౌంటర్ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి

2 లో..

తెలంగాణలో వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశం అయ్యాయి.



## పెంట లేని ఊర్లు!

- ఈగలపెంట, దోమలపెంట పేర్లు మార్పు
- కృష్ణగరి, బ్రహ్మగిరిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

2 లో..



## తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

- టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

3 లో..



2 లో..

## కెటిఆర్‌కు ఆయన భాషలోనే సమాధానం

- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్
- తీవ్ర స్థాయిలో విమర్శలు



3 లో..

## పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

- మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు

# హుజూరాబాద్.. త్యాగాల అడ్డా

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్టేట్ ఫైట్.. నో స్ట్రీట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు



హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :

హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజూరాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజూరాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి

మిగతా 2వ పేజీలో..

## 2026 నాటికి కాజీపేటలో
# రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి



హనుమకొండ- నేటి ప్రభాత సూర్య :

ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే 150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల

మిగతా 2వ పేజీలో..

## నగరంలోని కాలుష్యకారక
# పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సిఎం భట్టి




హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :

ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే పక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ– సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు, తరలింపు కేలండర్‌ను రూపొందించాలని, తరలింపు పక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ– సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న రాజీవ్

మిగతా 2వ పేజీలో..

# మన సంస్కృతిని కాపాడుకోవాలి

## తెలుగు వర్సిటీ ప్రతిభా పురస్కారాల్లో మంత్రి వివేక్



హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :

మన సంస్కృతిని ను కాపాడుకోవాలని.. కల్చర్ బాగుంటేనే మంచి ఆలోచనలతో ముందుకు వెళ్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్శటీలో 2024 ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వివేక్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అవార్డులు ప్రదానం చేశారు. మొత్తం 12 రంగాల్లో విశేషమైన సేవలు అందించిన వారికి అవార్డులు అందజేసిన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు యూనివర్సిటీ వాళ్ళు చాలా చిన్న విషయాలను గుర్తించి అవార్డులు ఇవ్వడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. మేం వీ6 ఛానెల్ పెట్టినప్పుడు ఛానెల్ లోగో ఏది పెట్టాలని చాలా ఆలోచన చేశామని ఎందుకంటే ఆకర్షణీయమైన లోగో ఉంటే పబ్లిక్‌తో మంచి కనెక్టవిటీ– ఏర్పడుతుందని అన్నారు. అందుకే సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీకి మంచి లోగో తయారు చేసినందుకు

మిగతా 3వ పేజీలో..



## జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే

పిసిసి చీఫ్

హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థిని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయిస్తుందని అన్నారు. ఎవరు పోటీలో ఉన్నా కాంగ్రెస్ విజయం లక్ష్యంగా

మిగతా 3వ పేజీలో..



# హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- సిఎం రేవంత్ తదితరుల హాజరు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**

తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

# ఈగలపెంట, దోమలపెంట పేర్లు మార్పు

**కృష్ణగరి,బ్రహ్మగిరిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** శ్రీశైలం సమీపంలోని ఈగల పెంట, దోమలపెంట పేర్లు మారాయి. ఈగలపెంట, దోమల పెంట గ్రామాల పేర్లు మార్చుతూ ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈగల పెంటను కృష్ణ గిరి, దోమల పెంటను బ్రహ్మగిరిగా మార్చింది. అన్ని ప్రభుత్వ కార్యా లయాల బోర్డులు కొత్త పేర్లతో మార్చాలని అధికారులు ఆదేశించారు. శ్రీశైలం వెళ్లే మార్గంలో కనిపంచే ఈ గ్రామా లు అక్కడి టూరిస్టులను ఆకర్షిస్తాయి. ఈ పేర్లేరటి వింతగా ఉన్నాయనుకుంటారు అందరూ. నాగర్ కర్నూలు జిల్లాలోని పరిసర ప్రాంతాల్లో ఉన్న ఈ గ్రామాలను తెలంగాణ పంచా యతీ రాజ్ చట్టం 2018 చట్టం ప్రకారం దోమలపెంటను బ్రహ్మగిరిగా, ఈగలపెంటను కృష్ణగిరిగా అధికారికంగా ప్రకటించిందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తెలిపారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పేర్లు మార్చాలని తాను కూడా అన్ని శాఖల అధికారులను ఆదేశించానని చెప్పారు.

# కెటిఆర్‌కు ఆయన భాషలోనే సమాధానం ఇస్తాం

**ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విమర్శలు**

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వివిధ ఆరోపణలు చేస్తూ కేటీ-ఆర్‌ను బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. కేటీఆర్ కంటే నేను గట్టిగా తిట్టగలుగుతా. కేదార్‌తో మాకు సంబంధం లేదంటున్నావు. కానీ కేదర్‌కి డ్రివెన్ కంపెనీ ఉంది. నీ బామ్మర్ది రాజ్ పాకాల వాడే కారు కేదర్ కంపెనీ పేరుతో ఉంది. సంబంధం లేకుంటే కేదర్ కంపెనీ కారును ఎందుకు వాడుతున్నాడని బల్మూరి వెంకట్ ప్రశ్నించారు. డ్రగ్స్ కేసులో కోర్టు చెప్పింది ఒకటి, నువ్వు వక్రీకరించింది ఇంకొకటి. ఇది కోర్టు ధిక్కరణ కిందకి వస్తుంది. 48 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు వెళ్తా అని హెచ్చరించారు. డ్రగ్స్ టెస్టులో బయట పడకుండా డిటాక్స్ చేసుకుని వచ్చావు కేటీఆర్. ఏం -టెస్టులు చేయించావు అని చెప్పు అని నిలదీశారు. కేదర్ మరణంపై మాట్లాడుతూ, 'కేదర్ చనిపోయినప్పుడు మాజీ ఎమ్మెల్యేలు లేరా? సిఎం చెప్పింది అబద్ధమైతే, కేటీఆర్ నువ్వు లేఖ రాసి విచారణ కోరాలి. నేను కూడా సిఎంకి లేఖ రాస్తా. విచారణకి సిద్ధమా? అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కూడా బల్మూరి వెంకట్ సవాల్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ మేము చేయలేదు అంటున్నావు. కేటీఆర్, కేసీఆర్ - లైడిటె-క్టర్ టెస్ట్ కి వస్తారా? బహిరంగ చర్చకు రా కేటీఆర్. నీ కంటే నా ప్రోటోకాల్ పెద్దది. నేను చెప్పిన అంశాలపై చర్చకు రావాలి. ఇష్టం వచ్చినట్టు- మాట్లాడితే 'ఎందిరా కేటీఆర్' అనాల్సి వస్తుంది. ఇవాల్టి నుండి కేటీఆర్ ప్రవర్తన ఎలా ఉంటే, మా ప్రవర్తన అట్లానే ఉంటుందని బల్మూరి వెంకట్ హెచ్చరించారు.

# పదేళ్లు సీఎంగా రాసేకున్నారా?

- సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం
- కౌంటర్ ఇచ్చిన రాజగోపాల్ రెడ్డి



**నేటి ప్రభాత సూర్య (పొలిటికల్ బ్యూరో):**

తెలంగాణలో వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశం అయ్యాయి. అంతేకాదు జనాల్లోనూ ఆయన వ్యాఖ్యలపై చర్చలు జరుగుతున్నాయి. ఐతే సీఎం రేవంత్ రెడ్డికి..ఈ వ్యాఖ్యలు కొత్తేమి కాదు. గతంలోనూ పలు ఇంటర్వ్యూలు, సభల్లోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. పదేళ్లు బీఆర్ ఎస్ అధికారంలో ఉన్నట్టే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉంటుంది..అలాగే తాను సీఎం గా ఉంటానని చెప్పుకొచ్చారు. ఐతే సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ విధానాలనకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని పలువురి మాట. కాంగ్రెస్ పార్టీలో పదవులు ఎవరిని ఎప్పుడు వరిస్తాయో అస్సలు అంచనా వేయలేని పరిస్థితి. ఢిల్లీలోని పార్టీ అధిష్టానం నిర్ణయించిన వారికే పదవులు దక్కుతాయి. హైకమాండ్ నిర్ణయమే ఫైనల్. ఈ విషయంలో ఎటువంటి సందేహం లేదు. అలాగే ఒకే పదవిలో ఒక నేత పదేళ్లు కొనసాగడం కూడా ఆ పార్టీలో లేదు. కానీ అందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం చర్చకు దారి తీసింది. ఐతే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను పార్టీలో కొందరు వ్యతిరేకిస్తున్నప్పటికీ బయటికి చెప్పడం లేదంటున్నారు. కానీ ఆ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నేరుగా కౌంటర్ ఇచ్చారు. మంత్రి పదవిని ఆశించిన రాజగోపాల్ రెడ్డి గత కొంత కాలంగా సైలెంట్ మోడ్ లో ఉన్నారు. అంతా సాఫీగా సాగుతుందనుకున్న వేళ అనూహ్యంగా సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్ కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకం అంటూ రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఆ పార్టీలో చిలికి చిలికి దుమారంగా మారోబోతున్నదా అనే చర్చ జరుగుతోంది. రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన సోదరుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో మాట్లాడిన మాటలతోనే కాంగ్రెస్ శ్రేణులు కౌంటర్ ఇస్తున్నాయి. గతంలో వెంకట్ రెడ్డి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఈ ఐదేళ్లే కాదు మరో ఐదేళ్లు కూడా సీఎంగా ఉంటారని చెప్పారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన క్లిప్స్ ను కాంగ్రెస్ అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. రాజగోపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి మాటలు అన్ని బ్లాక్‌మెయిల్ స్టేట్మెంట్లే ఉంటాయన్నారు. కేవలం అవన్నీ పదవుల కోసం బ్లాక్‌మెయిల్ మాటలు మాత్రమే అన్నారు.

# ఇంటిపోరు..?

మొదటిపేజీ తరువాయి..

పార్టీలో మొదలైన అసమ్మతి గళాలు సవాళ్లు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీ సత్తా చాటుతుందన్నది చెప్పడం ఇప్పటికిప్పుడే సాధ్యం కాని పరిస్థితి కనిపిస్తోంది. సహజంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ హవా కొనసాగిండం సహజం. అదే ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడితే ప్రధాన విపక్షానికి అది మేలు చేస్తుంది. ప్రధాన విపక్షాలలో ఏ విపక్షం గట్టిగా ప్రజా గళం విప్పితే ఆ పార్టీకే ఫలితం దక్కుతుంది. కానీ తెలంగాణలోని ప్రధాన పార్టీలన్నింటిలోనూ భిన్నమైన వాతావరణం కనిపిస్తోంది.

ఇదిలావుంటే పలు సంక్షేమ పథకాలు ప్రకటిస్తూ దూసుకెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలలో పాగా వేయాలని భావిస్తోంది. ఇందుకోసం యావత్తు పార్టీ శ్రమిస్తున్న తాజాగా ఆ పార్టీలో మొదలైన లొల్లి ఇపుడు ఆందోళనకు గురిచేస్తోంది. కాంగ్రెస్ ను ఎవరో దెబ్బకొట్టాల్సిన పని లేదు. వాళ్లకు వాళ్లే దెబ్బ వేసుకుంటారన్నది రాజకీయ వర్గాల్లో ఉన్న ఒక పాత సామెత. గ్రూపులు, కొట్లాటలు ఆ పార్టీలో చాలా కామన్. అందుకే అది అతి పెద్ద ప్రజాస్వామ్యం ఉన్న పార్టీగా ఇప్పటికీ ఉంది.ఎవరు ఎవరినైనా తిట్టొచ్చు. కలిసిపోవచ్చు. కాంగ్రెస్ లో ఏదైనా సాధ్యమే. అంత స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు ఆ పార్టీలో ఉంటాయి. అదే ఆ పార్టీకి ప్లస్ మైనస్ కూడా. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రాబోయే పదేళ్లు నేనే సీఎం" అనే వ్యాఖ్యలు చేయడం, దానిపై కాంగ్రెస్ సీనియర్ నేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేయడం తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కలహాలకు, అసంతృప్తులకు అద్దం పడుతోందా అనే చర్చకు తెర తీసింది. గత కేబినెట్ లో మంత్రి పదవులు దక్కకపోవడంతో చాలా మంది సీనియర్ ఎమ్మెల్యేలలో తీవ్ర నిరాశ నెలకొంది. ఇది చాపకింద నీరులా కాంగ్రెస్ కు పెద్ద సవాల్ గా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇపుడు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ధైర్యంగా వ్యాఖ్యలు చేయడంతో పార్టీలో మౌనం దాల్చిన శక్తులన్నీ మరోసారి లేచికూర్చొనే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇదే జరిగితే సీఎం రేవంత్ రెడ్డికి ఇది పెద్ద మైనస్సే అవుతుంది. అందులోనూ స్థానిక సంస్థల ఎన్నికలు సీఎం రేవంత్ రెడ్డి సత్తాకు సవాల్ గా మారిన నేపథ్యంలో ఈ ఇంటిపోరు కూడా పెద్ద ఇబ్బందికర వాతావరణమేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఇక గత ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలతో తన సత్తా చాటి వైర్వ వైభవం తెచ్చుకోవాలని భావిస్తోంది. కానీ ఆ పార్టీకి ఇపుడు కుటుంబ కలహాలే పెద్ద సవాల్ గా మారనున్నాయి. తాజాగా బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత పక్కా ప్లాన్‌తోనే ముందుకు సాగుతున్నారు. రెండు రోజులు కిందట అర్ధరాత్రి సొంత నాయకులతో భేటీ అయిన ఆమె ఆ సమావేశంలో వ్యూహాత్మక నిర్ణయం తీసుకున్నట్టుగా ప్రచారం సాగుతోంది. బీఆర్ఎస్ నాయకులు అందరూ తన వెనుక రావాల్సిందేనని ఆమె వ్యాఖ్యానించారు. వాస్తవానికి కవితా బీఆర్ ఎస్‌లో ఉన్నానని అనుకుంటే ఇలా ఎవరో వచ్చి ఆమె వెనుక జాయిన్ కావాల్సిన అవసరం లేదు. అంటే తాను బీఆర్ఎస్‌లో వేరుగా ఉన్నానని, మిగిలిన వారంతా మరో పక్షంగా ఉన్నారని ఆమె చెప్పకనే చెప్పారు. దీనిని బట్టి కవిత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఈ పరిణామం బీఆర్ఎస్ కు పెద్ద సవాల్ గా మారనున్నాయి. ఇక బీజేపీకి నూతన అధ్యక్షుడిని నియమించిన కమలం హైకమాండ్ తెలంగాణలో పాగా వేయాలని ఉత్సాహం ప్రదర్శిస్తోంది. స్థానిక సంస్థలు, త్వరలో జరిగే జీహెచ్ఎంసీ ఎన్నికలలో సత్తా చాటాలని ఆ పార్టీ భావిస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆ పార్టీ ఎంపీ ఈటల మధ్య పోరు తెర మీదకు వచ్చింది. డైలాగ్ వార్ కొనసాగుతోంది. హుజూరాబాద్ కేంద్రంగా బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు ఈటల స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇక స్ట్రీట్ ఫైట్ ఉండదని, స్ట్రైట్ ఫైట్ మాత్రమే ఉంటుందని తేల్చి చెప్పారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమంటూ కీలక వ్యాఖ్యలు చేసారు. ఇద్దరు ముఖ్య నేతల మధ్య వివాదం తాజాగా కొత్త మలుపు తీసుకుంది. దీంతో బీజేపీ ముందు కూడా మున్ముందు పెను సవాళ్ళు ఎదురయ్యే అవకాశముంది. ఇలా ఇంటి పోరుతో నలుగుతున్న ప్రధాన పార్టీలలో ఏ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నది ఇపుడు చర్చాంశనీయంగా మారింది.

# 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి

మొదటిపేజీ తరువాయి..

పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.

# డేటా సేకరణ కాదు మెగా హెల్త్ చెకప్

మొదటిపేజీ తరువాయి..

ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్య్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరి చేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

మొదటిపేజీ తరువాయి..

స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉన్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు. సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రెటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్.. త్యాగాల అడ్డా

మొదటిపేజీ తరువాయి..

అక్కడ స్టేట్ర్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ర్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.



# అపోలోలో హైకోర్టు న్యాయమూర్తికి సిఎం పరామర్శ

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హైకోర్టు న్యాయమూర్తి సీవీ భాస్కర్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు.

# ఉరేసుకుని స్కూల్ టీచర్ ఆత్మహత్య

**స్నేహితుల వేధింపులే కారణమంటూ సెల్ఫీ**



**మెదక్- నేటి ప్రభాత సూర్య :** మేడ్చల్‌లోని లాడ్జిలో మెదక్ జిల్లాకు చెందిన గవర్నమెంట్ స్కూల్ టీచర్ ఉరేసుకుని చనిపోయిన ఘటన కలకలం రేపింది. మెదక్ పట్టణానికి చెందిన గవర్నమెంట్ టీచర్ కాముని రమేష్ శనివారం మేడ్చల్ లోని ఓ లాడ్జిలో ఉరేసుకుని ప్రాణం తీసుకున్నాడు. చనిపోయే ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తన చావుకు ఫ్రెండ్స్ వేధింపులు కారణమని రమేష్ చెప్పాడు. ప్రస్తుతం హవేలీ ఘనపూర్ మండలం సర్దన జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న రమేష్ గతంలో తెలిసిన వారి దగ్గర పెద్ద మొత్తంలో అప్పులు చేశాడు. అప్పులు, వడ్డీలు భారమై చెల్లించలేక రమేష్ ఏడాది కిందట చేతులెత్తేశాడు. అప్పులిచ్చిన వారి ఒత్తిడితో మెదక్‌లో ఉన్న సొంత బిల్డింగ్, ప్లాట్లు- అమ్మి అప్పులు చెల్లించాడు. తీసుకున్న అప్పులు చెల్లించినప్పటికీ కొందరు ఇంకా డబ్బులు ఇవ్వాలని వేధిస్తున్నారని, కోర్టులో చెక్ బౌన్స్ కేసులు వేసి ఇబ్బంది పెడుతున్నారని, భార్య, పిల్లలను రోడ్డుకు ఈడ్చారని రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. తన మరణానికి కారణం అయిన వారిని కఠినంగా శిక్షించాలని సెల్ఫీ వీడియోలో ముఖ్యమంత్రి, మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావ్‌కు రమేష్ విజ్ఞప్తి చేశాడు. విషయం తెలుసుకున్న పోలీసులు శవాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టమ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కార్ల షోరూమ్‌లోకి వరద

**పోలీసుల సాయంతో బయటపడ్డ సిబ్బంది**

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** భారీ వర్షంతో రసూల్‌పురలోని పైగా కాలనీ విమాన నగర్‌లో వరద బీభత్సం సృష్టించింది. ఓ కార్ల షోరూమ్‌లోకి 4 అడుగుల మేర వరద చేరింది. దీంతో అందులో పనిచేస్తున్న సుమారు 30 మంది సిబ్బంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని పోలీసు, డీఆర్ఎఫ్, హైడ్రా అధికారులకు షోరూమ్ సిబ్బంది సమాచారం ఇచ్చారు. హైడ్రా బృందం రంగంలోకి దిగి షోరూమ్ వెనుక వైపు నుంచి వారిని తరలించారు. బోట్ల ద్వారా వారిని బయటకు తీసుకొచ్చారు.

# నీలగిరికొండల్లో అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం



**చెన్నై :** తమిళనాడులోని నీలగిరి కొండల్లో అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం అయింది. రెండు సాధారణ చిరుతలతో పాటు- నల్ల చిరుత కనిపించింది. వాటితో కలిసి తాపీగా నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్రం నీలగిరి అడవుల్లో ఓ రహదారిపై రెండు చిరుతలతో కలిసి బ్లాక్ పాంథర్ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. రహదారిపై దర్జాగా నైట్ వాక్ చేస్తూ వెళ్లాయి. నల్ల చిరుతకు బాడీ గార్డులుగా మరో రెండు సాధారణ చిరుతలు వెళ్లడం కనిపించాయి. ప్రపంచంలో పలు దేశాల్లో మాత్రమే నల్ల చిరుత అరుదుగా దర్శనమిస్తోంది. అంతేకాకుండా సాధారణ చిరుతలు, నల్ల చిరుతల మధ్య తీవ్రమైన వైరం ఉంటు-ంది. అలాంటిది సాధారణ చిరుతలతో కలిసి నల్ల చిరుత కలిసి నడవం వన్యప్రాణుల సంరక్షణ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు



**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో విచారణలో భాగంగా మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు సిట్ అధికారులు నోటీసులు అందించారు. నోటీసు అందుకున్న రెండు రోజుల్లో ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల్లోపు వాగ్మూలం ఇచ్చేందుకు తమ కార్యాలయానికి రావాలని పేర్కొన్నారు. కాగా సిట్ నోటీసులపై ప్రవీణ్ కుమార్ స్పందించలేదు. వాగ్మూలం ఇచ్చేందుకు ఆయన నిరాకరించినట్లు- తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వాల్సి వస్తుందనే నిరాకరిస్తున్నట్లు- సమాచారం. అయితే ఈనెల 14 న ప్రవీణ్ కుమార్‌కు సిట్ నోటీసులు ఇవ్వగా ఆయన ఇంకా స్పందించలేదు. గతంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు హోదాలో.. బీఆర్ఎస్ ప్రభుత్వం తన ఫోన్ ను హ్యాక్ చేస్తుందని, ఫోన్ ట్యాపింగ్ కి పాల్పడుతుందని కేంద్ర ఎన్నికల సంఘంతో డీజీపీకి ఆయన ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. వాటి ఆధారంగానే ప్రవీణ్ కుమార్‌కు నోటీసులు ఇచ్చారు.

# ఆప్ ఎమ్మెల్యే రాజీనామా

**ఛండీగఢ్ :** ఆమ్ ఆద్మీ పార్టీ ఖరార్ నియోజకవర్గం ఎమ్మెల్యే అన్మోల్ గగన్ మాన్ తన పదవికి రాజీనామా చేశారు. రాజకీయాల్లోంచి కూడా తప్పుకుంటున్నట్లు- ప్రకటించారు. అసెంబ్లీ స్పీకర్ కుల్తార్ సింగ్ సాంధ్వాన్‌ను తన రాజీనామా లేఖను సమర్పించినట్టు- చెప్పారు. బరువెక్కిన హృదయంతో రాజకీయాలను విడిచిపెట్టాలని నిర్ణయించుకున్నట్టు- సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కెటిఆర్

- కెటిఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం
- మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :** పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్ధుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ-ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ-ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం..



అడ్డు రావద్దని కేటీ-ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ-ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ-ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్ధం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

# మోషన్ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ



**లింగంపల్లి,నేటి ప్రభాత సూర్య :** బోనాల పండుగను పురస్కరించుకొని చందానగర్‌లోని మోషన్ ఒలింపియాడ్ స్కూల్ ప్రాంగణంలో శనివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఛైర్మన్ ఉదయ్ రెడ్డి మాట్లాడుతూ సంస్కృతులు సాంప్రదాయాల విలువలు విద్యార్థిని విద్యార్థులకు తెలపడం ఎంతో ఆవశ్యకమని తెలంగాణ జీవన విధానంలో బోనాలు పండుగ ఒక భాగమని ఆయన అన్నారు. విద్యార్థులు పోతురాజు, మహాకాళి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సంప్రదాయ దుస్తుల్లో పరిమళించిన విద్యార్థుల నృత్యాలు, పాటలు, ఇతర సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ బోనాల పండుగ గురించి వివరంగా వివరిస్తూ, ఇది మన పూర్వీకుల ఆచారాలను తెలియజేసే గొప్ప వేడుక అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# మన సంస్కృతిని కాపాడుకోవాలి

మొదటిపేజీ తరువాయి..

లక్క నరేందర్‌కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. తాను ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువు కున్నప్పటికీ.. రాజకీయాల వల్ల తెలుగుతో అనుబంధం పెరిగిందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వాళ్ళను ఏకం చేయడానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మంత్రి వివేక్.

# జూబ్లీహిల్స్‌లో గెలుపు మాదే

మొదటిపేజీ తరువాయి..

కృషి చేస్తామని అన్నారు. బనకచర్ల విషయంలో హరీశ్‌రావు అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ప్రజల ఆకాంక్షల మేరకే తెలంగాణలో పాలన జరుగుతోందని వివరించారు. నిత్యం విమర్శలే లక్ష్యంగా హరీష్ రావు ఎజెండాగా ఉందన్నారు. అంతకుముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పలువురు నేతలు కాంగ్రెస్‌లో చేరారు. ఎంపీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మురళీగౌడ్, సంజయ్‌గౌడ్ పార్టీలో చేరారు. వారికి మహేశ్‌కుమార్ గౌడ్ కండువా కప్పి ఆహ్వానించారు.

# స్కూల్ బిల్డింగ్‌పై నుంచి పడి టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** 10వ తరగతి విద్యార్థి స్కూల్ బిల్డింగ్ పై నుంచి కిందపడి మృతి చెందాడు. ఈ విషాధ ఘటన మియాపూర్‌లోని మధుర నగర్‌లో జరిగింది. రిజ్వాన్ (15) అనే బాలుడు మధుర నగర్‌లోని సెయింట్ మార్టిన్ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. రోజుమాదిరిగానే శనివారం పాఠశాలకు వెళ్లిన రిజ్వాన్.. ప్రమాదవశాత్తూ స్కూల్ బిల్డింగ్ నాలుగో అంతస్తు నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన రిజ్వాన్‌ను పాఠశాల సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలించింది. గాయాల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రిజ్వాన్ మరణించాడు. కుమారుడి మృతితో రిజ్వాన్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ఉరేసుకుని గురుకుల విద్యార్థి ఆత్మహత్య

**నిజామాబాద్, నేటి ప్రభాత సూర్య :** ఆర్మూర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం (బైపిసి) చదువుతున్న విద్యార్థి గడ్డం సంతోష్ శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా, నిజాంసాగర్ మండలం, ఆరేపల్లి గ్రామానికి చెందిన సంతోష్ ఉదయం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యాయామంలో పాల్గొన్నాడు. కళాశాలకు వెళ్లడానికి స్నానం చేసి వస్తానని స్నేహితులతో చెప్పి టవల్ తీసుకుని కళాశాల గోడ దూకి కళాశాల గ్రౌండ్ వెనుక గల చెట్టు-కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని సహచర విద్యార్థులు తెలిపారు.

# తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

- టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఇవో

**యాదగిరిగుట్ట, నేటి ప్రభాత సూర్య :** తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ



భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉన్నామని తెలిపారు.

# సిపిఐ నేత చందు కేసులో పురోగతి

- రియల్ గొడవలతోనే హత్య జరిగింది
- మీడియాతో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి

**హైదరాబాద్, నేటి ప్రభాత సూర్య :** సీపీఐ నేత కేతావత్ చందునాయక్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. రియల్ గొడవలతో తనను వెన్నంటి ఉన్న వ్యక్తి ఈ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఈనెల 15న మలక్‌పేట పరిధిలోని శాలివాహననగర్ పార్కులో చందునాయక్‌ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 15న మలక్‌పేటలో ఉదయం 7.30 గంటల సమయంలో పార్కు వద్ద చందునాయక్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. కారం చల్లి, కాల్పులు జరిపి నిందితులు పరారయ్యారు. చందునాయక్ సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు.ఈ కేసులో మొత్తం ఆరుగురి ప్రమేయం ఉంది. దొంతి రాజేశ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించాం. కాల్పులకు ముందురోజు నిందితులు రెక్కీ కూడా నిర్వహించారు. చందునాయక్‌కు రాజేశ్‌తో విభేదాలున్నాయి. ఇద్దరూ భూదాన్ భూముల్లో సీపీఐ తరఫున పేదలతో గుడిసెలు వేయించారు. ఆ తర్వాత వారికి పట్టాలు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. రాజేశ్ కూడా తన తరఫున కొందరితో గుడిసెలు వేయించాలని భావించాడు. గుడిసెలు వేయించేందుకు రాజేశ్ 1300 మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఈ విషయంలో చందునాయక్, రాజేశ్ మధ్య విభేదాలు తలెత్తాయి. వాళ్లిద్దరూ కలిసి కొన్ని స్థిరాస్తి వివాదాలు కూడా సెటిల్ చేశారు. ఒక బిల్డర్ వద్ద రూ.12 లక్షలు వసూలు చేశారు. సెటిల్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బు ఇవ్వలేదని, పార్టీకి దూరం చేశాడని కూడా రాజేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో చందునాయక్ హత్యకు ఏపీకి చెందిన కొందరు నేరగాళ్లతో ప్లాన్ చేశాడు. రాజేశ్, ఐదుగురు ముఠా సభ్యులు కలిసి మలక్‌పేట పార్కు వద్దకు చేరుకున్నారు. తుపాకులతో పాటు కారం, కత్తులు కూడా కారులో పెట్టుకొని వచ్చారు. తుపాకులు విఫలమైతే కత్తులతో నరికేయాలని ఏర్పాట్లు- చేసుకున్నారు.

# సంపాదకీయం

## మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నడమ్మా..ఎమనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అత్యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు.... ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది.

పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయ డంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు.. వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తు న్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లా కాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం, ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమ నార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు.

దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది. ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి.

కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

# భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

### హైదరాబాద్ వాసులకు మంత్ర పొన్నం సూచన

**సిద్దిపేట- నేటి ప్రభాత సూర్య :**

హైదరాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జిహెచ్‌ఎంసి విభాగం ప్రత్యేక చర్యలు తీసుకుందని అన్నారు. హైదరాబాద్‌లో వర్షాలపై స్వయంగా ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ఎక్కడైనా ఇబ్బందుల ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ కమిషనర్, జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్, పోలీస్ కమిషనర్, వాటర్ వర్క్, ఇతర అధికారులను అప్రమత్తం చేసినట్లు- చెప్పారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 25 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను జాప్యం లేకుండా త్వరితగతిన అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దుమారం

- పైలట్ ఆత్మహత్యే కారణమంటూ అమెరికన్ మీడియా కథనాలు
- మండిపడుతూ లీగల్ నోటీసులు పంపిన పైలట్ సంఘాలు

**న్యూఢిల్లీ- నేటి ప్రభాత సూర్య :**



అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి పైలట్‌నే కారణమంటూ అంతర్జాతీయ మీడియా ఊదరగొట్టింది. పైలట్ ఆత్మహత్య చేసుకోవడం వల్లే ఎయిరిండియా బోయింగ్ విమానం కూలిపోయిందంటూ వార్తలు వండి వార్చాయి. అయితే ఈ కథనాలను మొట్టమొదటి నుంచి పైలట్ సంఘాలు ఖండిస్తూనే ఉన్నాయి. తుది రిపోర్ట్ రాక ముందే ఎలా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తారంటూ యూనియన్లు మండిపడ్డాయి. తాజాగా ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు పైలట్ సంఘాలు లీగల్ నోటీసులు పంపించాయి. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. పాశ్చాత్య మీడియాతో ప్రాథమిక నివేదికను తప్పుగా అర్థం చేసుకుందని పైలట్ సంఘాలు ధ్వజమెత్తాయి. ఇదిలా ఉంటే మీడియా కథనాలను అమెరికా దర్యాప్తు సంస్థ ఎన్‌టీఎస్‌బీ కూడా తీవ్రంగా ఖండించింది. ఊహాజనిత కథనాలు ప్రసారం చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. ఈ నేపథ్యంలో పైలట్ సంఘాలు మండిపడుతున్నాయి. అంతర్జాతీయ మీడియా క్షమాపణ చెప్పాలని యూనియన్లు కోరారు. ఈ మేరకు ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ ది వాల్ స్ట్రీట్ జర్నల్, రాయిటర్స్‌లకు లీగల్ నోటీసు జారీ చేసింది. కాక్‌పిట్ వాయిస్ రికార్డింగ్‌లో.. పైలట్‌ల్లో ఒకరు మరొకరిని ఎందుకు కట్-ఆఫ్ చేశావని అడుగుతున్నట్లు వినబడింది. మరొక పైలట్ తాను అలా చేయలేదని ప్రతిస్పందించాడు అని ప్రాథమక నివేదిక తెలిపింది. అయితే విమానంలో 11ఆ దగ్గర కూర్చున్న ప్రయాణీకుడు విశ్వాష్‌కుమార్ రమేష్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడు దర్యాప్తు అధికారులతో మాట్లాడుతూ.. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పెద్ద శబ్దం రావడంతో ఆగిపోయిందని చెప్పాడు. ఆకుపచ్చ, తెలుపు లైట్లు- మిణుకుమిణుకుమంటున్నాయని పేర్కొన్నాడు. క్రాష్ కాకుండా చూసేందుకు పైలట్లు- తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు-గా రమేష్ తెలిపాడు. కానీ అంతలోనే కూలిపోయిందని చెప్పాడు. ఇక విమానం కూలిపోక ముందు కేవలం 625 అడుగుల ఎత్తులోనే ఉంది. అదే 3,600-4,900 అడుగుల ఎత్తులో ఉంటే మాత్రం విమానం ప్రమాదానికి గురి కాకుండా నియంత్రించొచ్చు. అందువల్లే పైలట్లకు సాధ్యం కాలేదు. జూన్ 12న అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఎయిరిండియా విమానం లండన్‌కు బయల్దేరింది. టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే విమానం సమీపంలోని హాస్టల్‌పై కూలిపోయింది. ఒక్కరు మినహా 241 మంది చనిపోయారు. హాస్టల్‌లో మెడికోలు కూడా చనిపోయారు. ఇలా మొత్తం 271 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల కుటుంబాలకు ఎయిరిండియా రూ.కోటి పరిహారం అందించింది.

# ఆర్థిక నేరగాళ్లా కాంగ్రెస్‌ను విమర్శించేది?

- పదేళ్లు దోపిడీ చేసిన వారికి మాట్లాడే హక్కు లేదు
- కెటిఆర్ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**హనుమకొండ, నేటి ప్రభాత సూర్య :**





బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు జైలు జీవితం తప్పదని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు. అవినీతిలో కూరుకు పోయి, ఆర్థిక అవతవకలకు పాల్పడిన వారు అదేపనిగా ప్రభుత్వంపైనా, సిఎం రేవంత్‌పైనా విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. కెటిఆర్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధిచెబుతామని కాంగ్రెస్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు. వరంగల్‌కు ఇచ్చిన హామీలను మరిచిన దొంగ కేటీఆర్ అని విమర్శించారు. తమ ప్రభుత్వం చేసే అభివృద్ధి కేటీఆర్‌కి కనిపించడం లేదా... కళ్లు కనిపించకపోతే డాక్టర్ వద్దకు తీసుకుపోతానని నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. శనివారం హనుమకొండలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ తదితరులు రెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్లలో తెలంగాణకు ఏం చేశారని ప్రశ్నించారు. పదిమంది లంపెన్ గ్యాంగులతో కేటీఆర్.. కాంగ్రెస్ నేతలపై దాడులకు దిగుతున్నారని నాయిని రాజేందర్ రెడ్డి ఆరోపించారు . తాము తలచుకుంటే రోడ్లపై కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు తిరగలేరని హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శిస్తే చూస్తు ఊరుకోమని వార్నింగ్ ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి రాకముందు దూకుడుగా ఉండేవాళ్లమని... ఇప్పుడు తమ చేతులని హై కమాండ్ కట్టేస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీతో బీఆర్ఎస్ పొత్తుపై మీ చెల్లె కవిత చెప్పింది నిజం కాదా అని ఎమ్మెల్యే నాయిని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీమంత్రి కేటీఆర్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని కాంగ్రెస్ వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు విమర్శించారు. శవాలపై పేలాలు ఏరుకునే రకం కేటీఆర్ అని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి జోలికి వస్తే ఊరుకోమని హెచ్చరించారు. కేటీఆర్ ఆర్థిక నేరస్తుడని.. ఆయన కుటుంబం అంతా నేరపూరితమైందని ఆరోపించారు. మాజీ మంత్రి ఆర్కే రోజా రొయ్యల పులుసుకు మీ నాన్న కేసీఆర్ అలవాటు- పడితే.. నువ్వు లెగ్గులు,పెగ్గులకు అలవాటు పడ్డావని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రజల్లోకి రాకుండా ఫాంహౌస్‌లో ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే నాగరాజు ప్రశ్నించారు. ఇకముందు విమర్శించే ముందు మాటలు జాగ్రత్తగా రావాలని అన్నారు.



# ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి

- నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు
- ఆగస్ట్ 8న వరలక్ష్మి వ్రత వేడుకలు

**విజయవాడ- నేటి ప్రభాత సూర్య :**

ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు- విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్థశి శుక్రవారం ఆగస్టు 10వ తేదీ వరకు మూడురోజులపాటు- పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు జరిగే 3 రోజులూ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించే అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలను నిలిపివేస్తారు. 11వ తేదీ నుంచి యథావిధిగా అన్ని ఆర్జిత సేవలు కొనసాగు తాయి. ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమిని పురస్కరించుకుని దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆగస్ట్ 23వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని ఆలయ వైదిక కమిటీ- వెల్లడించింది. ఈ వ్రతాలకు సంబంధించిన దరఖాస్తులను ఆలయ ప్రాంగణంలో రెండు, మూడు రోజుల పాటు- భక్తులకు అందజేస్తారు.

# చురుకుగా నైరుతి రుతుపవనాలు

### తెలంగాణలో పలుచోట్ల వర్షాలు

**హైదరాబాద్- నేటి ప్రభాత సూర్య :**



నైరుతి రుతు పవనాల ప్రభావంతో తెలంగాణలో రానున్న రెండ్రోజులు భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణకేంద్రం సంచాలకురాలు కె.నాగరత్న తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మరో ఐదురోజులపాటు- మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. ఈ ఐదు రోజులు ఎల్లో అలర్ట్, మూడో రోజు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. తెలంగాణలోని వికారాబాద్, రంగారెడ్డి, ములుగు, భద్రాద్రి, జయశంకర్, జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించిన ప్పటికీ ఆశించిన వర్షాలు కురవలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రైతులు విత్తనాలు వేసి వర్షం కోసం ఎదురుచూశారు. వర్షాలు కురవాలని పూజలు చేశారు. ఎట్టకేలకు వరుణ దేవుడు కరుణించాడు. తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. శుక్రవారం అత్యధిక వర్షపాతం నమైదైంది. ఆకాశానికి చిల్లుపడి నట్లుగా కుండపోత వానలు కురిశాయి. రోడ్లు కాలువలను తలపించాయి. లోతట్టు- ప్రాంతాలు జలమయమయ్యాయి. చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ గుడ్ న్యూస్ అందించింది. తెలంగాణలో ఇక విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాలు తిరిగి యాక్టివ్ అయినట్లు- తెలిపింది. మరో రుతుపవన ద్రోణి ఏర్పడే అవకాశం ఉందని.. మరో ద్రోణి ఏర్పడితే భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రాబోయే నాలుగు రోజుల పాటు- తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురువనున్నట్లు- తెలిపింది. ఈశాన్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న రుతుపవన ద్రోణి.. దక్షిణ కోస్తా మీదుగా కొనసాగుతున్న ఉపరితల చక్రవహాక ఆవర్తనం.. నేడు తెలంగాణ తీరానికి దగ్గరగా ద్రోణి.. దక్షిణ తెలంగాణ జిల్లాల్లో నేడు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. భారీ వర్షాలు కురిసే అవకాశం.. ఉండడంతో హైదరాబాదీలు అలెర్ట్ గా ఉండాలని ఐఎండీ సూచన.. జీహెచ్ఎంసీ.. డీఆర్ఎఫ్ తో పాటు- సంబంధిత అధికారులను అలెర్ట్ చేసింది.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ కావాలి

- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు

**తిరుపతి- నేటి ప్రభాత సూర్య :**



రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్యాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయెుచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఎపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్ర ప్ర దేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు.

# కేశంపేటలో గ్రామ సంఘం సభ్యుల సమావేశం

## వి ఓ, వెలుగు అధికారులు, మహిళా లీడర్ల సమక్షంలో కీలక అంశాలపై చర్చ



**షాద్ నగర్ నేటి ప్రభాత సూర్య జోన్ ఇంచార్జ్ ( జూలై 19) :**
కేశంపేట గ్రామంలో గ్రామ సంఘం సభ్యుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ ఈ సమావేశానికి వెలుగు కార్యాలయం నుండి సీసీ నరసింహ, వివో మాధవి, గ్రామ సంఘాల లీడర్లు, చిన్న సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు ప్రధాన అంశాలపై చర్చ సాగింది. ముఖ్యంగా చిన్న సంఘాల పొదుపు విధానాలు, జెండర్ కమిటీ లక్ష్యాలు, గ్రామ సంఘం, వివో సమావేశాల ప్రాముఖ్యత గురించి వివరించారు. చిన్న సంఘాల నిర్వహణ, బలోపేతం, సంఘ సభ్యులకు అవసరమైన మద్దతు ఎలా అందించాలి అనే అంశాలపై ప్రాముఖ్యంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా బి-బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు జూలపల్లి అనసుయమ్మ ముదిరాజ్ మాట్లాడుతూ .. "మహిళల ఆర్థిక సుస్థిరత కోసం వడ్డీ లేని రుణాలు, బట్టలు కుట్టే యూనిట్లు, పెరటి కోళ్ల పెంపకం, మహిళా క్యాంటీన్లు, వ్యవసాయ పరికరాలను అద్దెకు ఇవ్వడం, పాడిపశు పంపిణీ, మదర్ యూనిట్‌లు వంటి పథకాలు గ్రామీణ మహిళలకు కొత్త జీవనవిధానాన్ని తీసుకువస్తున్నాయని అన్నారు. సీసీ నరసింహ, వివో మాధవి కూడా ఈ అంశాలపై మహిళా లీడర్లకు అవగాహన కల్పించారు.

# కార్డన్ సెర్చ్‌లో 50 బైకులు, గుడుంబా స్వాధీనం



**మంచిర్యాల జిల్లా :నేటి ప్రభాతా సూర్య :ప్రతినిధి జులై 19:**
జన్నారం మండలం పొన్కల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో శనివారం ఉదయం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేని 50 బైకులు మరియు 20 లీటర్ల నిషేధిత గుడుంబా స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై అనూష తెలిపారు. ప్రమాదకరమైన వాహనాల వాడకం, చట్టవిరుద్ధ మద్యం నిల్వలపై ప్రజల్లో భయం పోగొట్టేందుకు, సమాజాన్ని గుండెచప్పుడు లేని చట్టపాలన వైపు దారితీయడానికి ఈ తనిఖీలు నిర్వహించినట్టు తెలిపారు.

**వాహనదారులకు సూచన:**
ధ్రువీకరణ పత్రాలు (ఆర్‌సీ, ఇన్సూరెన్స్, లైసెన్స్) తగినవి చూపించిన పక్షంలో మాత్రమే వాహనాలు విడుదల చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.

**అవగాహన కార్యక్రమం:**
ఈ సందర్భంగా సైబర్ నేరాలపై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ, ఫోన్ కాల్స్, మెసేజ్‌ల ద్వారా వచ్చే మోసపూరిత లింకులు, లాటరీలు, ఓటీపీ స్కాములపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**ప్రజలకు విజ్ఞప్తి:**
గరానీగా ఉండటం మంచిది కాదని, స్థానిక యువత ఆధునిక మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టపరంగా ఒరిగిన దారినే అనుసరించాలని అధికారులు పేర్కొన్నారు.

# రేషన్ కార్డుల పంపిణీ - జూలై 21న మంత్రి వివేక్ చేతుల మీదుగా



**నేటి ప్రభాత సూర్య ప్రతినిధి జూలై 19, మందమర్రి:**
మరియు క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో అర్హులైన పేదలకు మంజూరైన కొత్త రేషన్ కార్డులను ఈ నెల 21వ తేదీన ఉదయం 11 గంటలకు ప్రత్యేక కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. అధికారుల ప్రకారం, ఈ విడతలో మొత్తం 1,600 రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులకు తహశీల్దార్ కార్యాలయం నుండి టోకెన్లు పంపిణీ చేసినట్లు సమాచారం. టోకెన్ పొందిన వారు, తమ ఆధార్ కార్డు మరియు గుర్తింపు పత్రాలతో కార్యక్రమానికి హాజరై తమ కార్డులను స్వీకరించాలి. అంతేగాక, పెండింగ్‌లో ఉన్న ఇతర దరఖాస్తుల పరిశీలన కూడా కొనసాగుతోందని, వాటికి సంబంధించిన కార్డులను త్వరలోనే మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

# క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఉచిత వైద్య శిబిరం

**మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని విఆర్‌కేపూర్ సబ్‌సెంటర్ పరిధిలో, శనివారం ఉదయం సింగరేణి కమిటీ హాల్లో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ పద్ధతులపై వివరించారు. వైద్య బృందం ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. శిబిరంలో విఆర్ కేబుల్ సబ్‌సెంటర్ సిబ్బంది, దీపక్ నగర్, కళ్యాణఖని వైద్య సిబ్బంది, టీవీ సూపర్వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, ప్రజలకు నేరుగా వైద్య సేవలు అందించడంలో దోహదపడతాయి.

# నేడు శ్రీ మెట్టు మహంకాళి అమ్మవారి బోనాలు





**చింతపల్లి -నేతి ప్రభాత సూర్య (జూలై 19)**
ఆషాడం వచ్చిందంటే చాలు పట్టణాలతోపాటు పల్లెలు బోనాల శోభతో పులకించిపోతుంది. వీధి వాడా ఎటు చూసినా సందడే సందడి. ఎటు విన్నా అమ్మవారి నామ స్మరణమే. తెలంగాణాలో జరిగే అతిపెద్ద జాతర బోనాలు పండుగ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ.

పుట్టింటికి వెళ్లే అమ్మవారు ఆషాడమాసంలో కొత్తగా పెళ్లైన అమ్మాయిలు పుట్టింటికి వెళ్లడం మన సంప్రదాయం కదా అలాగే నిత్య పెళ్లి కూతురు అయిన అమ్మవారు ప్రతి ఆషాడంలో తన పుట్టింటికి వెళ్తుందని భక్తుల నమ్మకం. అందుకే భక్తులు ఈ పండుగ సమయంలో అమ్మవారిని దర్శించుకుని తమ స్వంత కూతురు తమ ఇంటికి వచ్చిన భావనతో, భక్తి శ్రద్ధలతోనేగాక, ప్రేమానురాగాలతో బోనాల పేరిట పట్టు వస్త్రాలు పెట్టి, ఆహారాన్ని నైవేద్యంగా సమర్పిస్తారు.

ఈ నేపథ్యంలో చింతపల్లి మండలం కురుమేడు వద్ద ఉన్న విరాట్ నగర్ కాలనీ శ్రీ మెట్టు మహంకాళి అమ్మవారి దేవస్థానం గత 40 సంవత్సరాల నుండి నిత్యంపూజలు అందుకుంటూ భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూ విరాజిల్లుతుందని ఆలయ పాలకవర్గం తెలిపారు. ఆషాడ మాసం సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది శనివారం అమ్మవారికి అభిషేకం చేశారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటల సమయంలో మహిళలచే బోనాలు, భజన, కోలాటం, అమ్మవారి సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ చైర్మన్ దారుల విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దార్ల రవీంద్ర చారి, ఉపాధ్యక్షుడు తోట ప్రభాకరాచారి, కార్యదర్శి పెరిగేటి మాణిక్య చారి, కోశాధికారి రామగిరి రమేష్, సహాయ కార్యదర్శి సంకోజు సంతోష్ కుమార్, ప్రచార కార్యదర్శులు రామగిరి శ్రీనివాస్, సంకోజూ సుధాకర్, ఆర్గనైజర్ పెరిగేటి రాము, ప్రధాన పురోహితులు దార్ల పెద్ద నరసింహ్మ చారి, పోలోజు బ్రాహ్మణ చారి, సంకోజు ఈశ్వరయ్య, దార్ల శ్రీనివాసచారి, దార్ల వీర బ్రహ్మాచారి, బ్రహ్మోజు రవీంద్ర చారి, లింగంపల్లి బ్రాహ్మణ చారి తదితరులు పాల్గొన్నారు.

# పీకే మల్లెపల్లిలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



బిజెపి జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి



**చింతపల్లి- నేటి ప్రభాత సూర్య(జులై 19)**
సర్వేంద్రియాణం నయనం ప్రధానం" అనేది ఒక తెలుగు సామెత, దీని అర్థం "అన్ని ఇంద్రియాలలో కళ్ళు ముఖ్యమైనవని" దీని భావం ఏమిటంటే, కళ్ళు మన జ్ఞానానికి అవగాహనకు చాలా ముఖ్యమైనవి, ఎందుకంటే మనం పొందే సమాచారం అనుభవాలలో ఎక్కువ భాగం దృష్టి ద్వారానే వస్తుంది. 80 శాతం వరకు జ్ఞానం మన కళ్ళ ద్వారానే లభిస్తుంది. కనుక గ్రామాల్లో నిరుపేద ప్రజలు కంటిచూపుకు దూరం కాకుండా ఉండాలనే సదుద్దేశంతో చింతపల్లి మండలం పీకే మల్లెపల్లి గ్రామంలో శనివారం వింజమూరి విమలమ్మ ఆసుపత్రిలో బిజెపి జిల్లా కార్యదర్శి గోపిడి అనిల్ రెడ్డి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవలందించడం తన అదృష్టంగా భావిస్తున్నానని నేడు ఎంతో మంది గ్రామీణ ప్రాంత నిరుపేద ప్రజలు పెద్ద పెద్ద ఆస్పత్రులకు వెళ్లలేని స్థితిలో ఉన్నారని అలాంటి నిరుపేదలకు సేవలందించడంలోని తనకు సంతృప్తి కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా హైదరాబాదు నుండి శ్రీ నేత్రాలయ కంటి ఆసుపత్రి సంతోష్ నగర్ బ్రాంచ్ నుండి, అదేవిధంగా మలక పేట యశోద ఆసుపత్రి నుండి అనుభవజ్ఞులైన వైద్యులను రప్పించి సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు, మహిళలకు, పాఠశాల పిల్లలకు బిపి, షుగర్, ఈసీజీ, బరువు, ఐక్యూ టెస్ట్ తదితర పరీక్షలు నిర్వహించారు. వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి దాత గోపిడి అనిల్ రెడ్డి సహకారంతో ఐ డ్రాప్స్, కళ్ళజోళ్ళు, పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారిని గుర్తించి హైదరాబాద్ ఆస్పత్రికి రమ్మని ఆహ్వానించారు. అదేవిధంగా పాఠశాలల చిన్నారులకు కూడా పరీక్షలు చేయించారు. అనిల్ రెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం పెట్టించినందుకు గ్రామ ప్రజలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సింధు, రాజా, సాయి దుర్గ, ఉమాదేవి, మేనేజర్ వాస్తు కిరణ్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆగస్టు 13న హైదరాబాద్‌లో చేయూత పెన్షన్ దారుల మహాగర్జన జయప్రదం చేయండి



**దేవరకొండ- నేటి ప్రభాత సూర్య (జులై 19)**
రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం చేయూత పెన్షన్ లన్ని తక్షణమే పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు.
దేవరకొండ నియోజకవర్గ పట్టణం కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం హాల్‌లో ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల నియోజక వర్గ సమీక్ష సమావేశం మారుపాక గోపాల్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోవిందు నరేష్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అం దులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం,వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా నేడు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ.4000 నుండి రూ 6000 వరకు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు నేత గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు రూ 2000 నుండి 4000 పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15000 పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. ఆగస్టు 13 న లక్షలాది మంది పెన్షన్ దారులతో మహా గర్జనను నిర్వహించి తాడోపేడో తేల్చుకుంటామని అన్నారు. ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. రేపటి నుండి ప్రతి గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసి దండోరా జెండా ఆవిష్కరణలు చేయాలని ఉద్యమ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైల మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కురుమేటి వెంకట రమణ, ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గం నల్ల శ్రీకాంత్ జాంభవ్, శ్రీరామదాసు వెంకట చారి, రామేశ్వరి నల్ల చెన్నయ్య, బుజ్జ చిన్న, ఈదుల ఎల్లయ్య, వింజమూర్ కృష్ణ, కాశయ్య, పోలేమహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి బురదగూడెంలో మహంకాళి బోనాల జాతర



**మందమర్రి, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మందమర్రి పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి కామాఖ్య దేవి ఆలయంలో ఆదివారం (20-07-2025) మహంకాళి బోనాల జాతర ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ అర్చకులు సతీష్ భవాని తెలియజేసిన వివరాల ప్రకారం, ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని అమ్మవారికి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం అర్పించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవుతూ జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.

# కేకే ఓసీలో విలువైన కేబుల్ చోరీ

**మందమర్రి, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మందమర్రి ఏరియాలోని కేకే ఓపెన్‌కాస్ట్ (ఓసీ) గనిలో విలువైన కేబుల్ చోరీకి గురైంది. శనివారం ఉదయం ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఏరియా సెక్యూరిటీ అధికారి నగునూరి రవి తెలిపిన వివరాల ప్రకారం, పంపు వద్ద వినియోగించడానికి సిద్ధంగా ఉంచిన సుమారు 80 మీటర్ల ఫ్లెక్సిబుల్ కేబుల్ (అంచనా విలువ రూ.80,000) గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. చోరీ సమయంలో దొంగలు కేబుల్‌ను కట్ చేసి, పైకవర్‌ను తొలగించి, లోపలి వెయ్యిని తీసుకెళ్లినట్లు గుర్తించారు.
సెక్యూరిటీ విధుల్లో నిర్లక్ష్యమే ఈ చోరీకి కారణమై ఉండొచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై పోలీసులకు సమాచారం ఇచ్చి దర్యాప్తు ప్రారంభించినట్లు సమాచారం.

# భయంతో సెక్యూరిటీ గార్డ్స్ విధులు



**మందమర్రి, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
ఏరియాలోని రెండు సోలార్ పవర్ ప్లాంట్లలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాత్రివేళల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
పాములు, తేళ్ల ఉనికి వల్ల భయం నెలకొని ఉండగా, 200 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న రెండు ప్లాంట్లలో కేవలం ఆరుగురు గార్డ్స్ విధులు నిర్వహించడం తమకు శారీరకంగా, మానసికంగా భారంగా మారిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ భద్రతకోసం తగిన సంఖ్యలో సిబ్బంది నియమించాలని, రాత్రి సమయంలో సురక్షిత వాతావరణం కల్పించాలన్నదే తమ వినతి అని వారు స్పష్టం చేశారు. తమ సమస్యలను సంబంధిత అధికారి, ఏరియా జీఎం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లు చెల్లించాలంటూ కలెక్టరేట్ ఎదుట ఆందోళన




**మంచిర్యాల, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం కార్మికులు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ ధోరణిని నిరసించారు. ఈ ఆందోళనలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆశయ్య మాట్లాడుతూ, "మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తోంది. కనీస వేతనాలు ఇవ్వకుండా అప్పుల పాలవుతున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు" అని అన్నారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరి మార్చుకొని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, కార్మికులకు గౌరవవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

నేటి ప్రభాత సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


## లోటస్ ల్యాప్ పాఠశాలలో బోనాల సందడి





**తుర్కయంజాల్-నేటి ప్రభాత సూర్య:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని లోటస్ ల్యాప్ స్కూల్ ఆవరణలో శనివారం బోనాల పండుగ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నిర్వహించిన ఈ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రాంగణం బోనాల పండుగ వాతావరణంతో కళకళలాడింది. సాంప్రదాయ సంగీత ధ్వనులు, నృత్య ప్రదర్శనలు, బోనం సమర్పణ దృశ్యాలు, రంగురంగుల రంగవల్లులతో అలంకరించిన పాఠశాల ఆవరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో లోటస్ ల్యాప్ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ ఏ.శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ ఏ. మంజుల, ఉపాధ్యాయులు,విద్యార్థులతల్లిదండ్రులు,విద్యార్థులు పెద్దసంఖ్యలోపాల్గొని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలంగాణ సంప్రదాయ వేషధారణలో మెరిసిపోయారు. ముఖ్యంగా, పోతురాజు వేషధారణలో చిన్నారులు చేసిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు అందరినీ మంత్రముగ్ధులను చేశాయి. పాఠశాల చైర్మన్ ఏ. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. లోటస్ ల్యాప్ స్కూల్ విద్యా ప్రమాణాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులలో విద్యావిలువలతో పాటు సాంస్కృతిక, సామాజిక విలువలను పెంపొందించడంలో పాఠశాల కీలక పాత్ర పోషిస్తోందని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని నేర్పిస్తూ ఒక ఆదర్శ సంస్థగా నిలుస్తోందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ పి. ఉషా కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రియ, ఇన్చార్జీలు మల్లిక, చైతన్య, మధు స్మిత, పిఆర్వో జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్‌ను కలిసిన పిఎస్ వినోద్ కుమార్, లిక్కి అనుద్రా రెడ్డి



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 19):**
మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ను తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిఎస్ వినోద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లిక్కి అనుద్రారెడ్డి, సంయుక్త కార్యదర్శి జే శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి పున్న నరసింహ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పసుపులేటి విజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయన నివాసములో శాలువాతో సన్మానించారు. శనివారం అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2025 వ సంవత్సరం ఆర్థిక బిల్లు వల్ల ఫైనాన్షియర్ జరిగే నష్టాన్ని వివరించారు. ఆ పిల్లను మార్పు చేయడం గాని నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం నుండి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈటెల రాజేందర్ స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి కి వివిధ సమస్యల పైన అందజేస్తానని తెలిపారు. ఉపాధ్యాయుల సంఘాలకు న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని చెప్పడంతో వారు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో సిఐటియు పోరాట ఫలితంగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంపు





**ఇబ్రహీంపట్నం- నేటి ప్రభాత సూర్య, జోన్ ఇంచార్జ్ (జులై19)**
గత ఐదు సంవత్సరాల నుండి ఇబ్రహీంపట్నంలో కొత్తగా పనిచేస్తున్న 43 మందికి కార్మికులకు రు"15600 వేతనం పెరిగింది. ఆ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డికి సన్మానం చేయడం జరిగింది. ఐదు సంవత్సరాల నుండి 9000 వేల వేతనంతో పనిచేశారు. గత ఒక్క సంవత్సరం నుండి 10,000వేల రూపాయలుగా వేతనంతో పనిచేశారు. సిఐటియు ఐదు సంవత్సరాల నుంచి అనేక పోరాటాలు చేసి కార్మికులు 15600 రూపాయలు వేతనం సాధించుకున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి ఇబ్రహీంపట్నం బాలాజీ గార్డెన్ లో మున్సిపల్ కార్మికులకు మెగా హెల్త్ క్యాంప్, మున్సిపల్ సానిటెషన్, కార్మికులకు హెల్త్ క్యాంప్ చేస్తు, మున్సిపల్ కార్మికులకు 6 నెలల నూనె సబ్బులు, డ్రెస్ కోట్ లను పంపిణి చేశారు.ఈ సందర్భంగా కార్మికులకు వేతనము పెరిగిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. సిఐటియు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కమిటీ తరఫున అభినందనలు తెలియజేశారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 వేలు వేతనం కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని సిఐటియు మున్సిపల్ కన్వీనర్ చింతపట్ల ఎల్లేశ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు బండారి యాదయ్య,సాయి కృష్ణారెడ్డి, కప్పాటి రాజు, హనుమండ్ల యాదయ్య, యాచారం సురేశ, కుమార్, శరత్, వెంకటమ్మ, అండాలు, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మానగూడలో సిపిఎం నాయకులు పర్యటన



**గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి**

**వర్షాలకు రోడ్లపై రాకపోకలకు అంతరాయం**

**11 కెవి లైను తీసివేయాలని డిమాండ్**



**యాచారం నేటి ప్రభాత సూర్య (జులై 19):**
మండల పరిధిలో ధర్మానగూడలో పలు సమస్యల పైన సిపిఎం పార్టీ బృందం పర్యటించారు. శనివారం ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య మాట్లాడుతూ.. అండర్ డ్రైనేజీ లేక వర్షాలు రావడంతో గ్రామ ప్రజలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. ఇండ్ల మధ్యలకు నీరు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. సీసీ రోడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇంద్రమ్మ ఇల్లు అనుమండ్ల పద్మకు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ అతని ఇల్లు పై నుండి 11 కేవీ లైన్ ఉన్నందున ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేకపోతున్నారని ఆయన తెలిపారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి 11 కేవీ వైర్లు తీయాలని డిమాండ్ చేశారు. ధర్మానగూడ పెద్ద తుండ్ల మధ్యలో ఉన్న బీటీ రోడ్డు వేయాలని అన్నారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డిని, మాజీ సర్పంచ్ మండల బాషయ్య అనేకసార్లు కలిసి విన్నవించారు. కానీ ఇప్పటి వరకు ఈ రోడ్డు సమస్య ఈ ప్రభుత్వమైనా పరిష్కరించలేక పోయిందని అన్నారు. వర్షాలకు ఈ రోడ్డు రైతులు, వాహనదారులు పోవడానికి ఇబ్బందిగా ఉందని అన్నారు. గ్రామ సమస్యలన్నీ ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని గ్రామ సెక్రెటరీ వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఏం బాలరాజు, పి రమేష్, ఎం సత్తయ్య, ఎన్ సత్తయ్య, జై హనుమంతు, గోపాలకృష్ణ, రామారావు, మండల నందీశ్వర్, ధనరాజ్, నరసింహ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ గ్రీ గోరియోస్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా బోనాలు





- పోతురాజు వేషాలతో నృత్యాలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు
- రకరకాల ప్రసాదాలతో అమ్మవారికి నైవిద్యం



**యాచారం నేటి ప్రభాత సూర్య ( జులై 19):**
మండల పరిధిలో తక్కల్లపల్లి సమీపంలో సెయింట్ గ్రీ గోరియోస్ పబ్లిక్ స్కూల్లో శని వారం ఘనంగా బోనాల పండుగ జరిగింది. ఆషాడ మాసంలో ప్రతి సంవత్సరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి సాంప్రదాయంగా బోనాల పండుగను జరుపు కుంటారు. పాఠశాల ఆవ రణలో భక్తిశ్ర ద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి బోరాలను సమర్పించారు. బోనాల సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాంప్రదాయంగా దుస్తులు ధరించి, చిన్నారులు బోనమెత్తి, పోతురాజు వేషాలతో , జానపద గీతాలు, పాడుతూ నృత్యం చేస్తూ బోనాలతో ఊరేగించి సందడి చేశారు, పాఠశాలలో బోనాల పండు గను ఎంతో ఉత్సాపూరితంగా నిర్వహించారు. విదా ్యర్థులు వివిధ సాంప్రదాయ నృత్యాలు చేసి అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉపాధ్యాయులు బోనాలను తయారుచేసిన రకరకాల ప్రసాదలను తీసుకొచ్చారు. అమ్మవారికి సమర్పించారు. కులమతాల కతీతంగా ఐక్యతగా ఉండాలని చాటారు. పాఠశాలలో బోనాల సందర్భంగా ఇంటర్ హౌస్ పోటీలు, విద్యార్థుల సాంస్కృతిక, క్రీడలు, కళాపరమైన విభాగాలలో పోటీపడి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ బోనాల పండుగను కనుల విందుగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తామస్ కుట్టి రంబన్, కరస్పాండెంట్ అలెక్స్ డి మాథ్యూ, కళాశాల ప్రిన్సిపల్ ఆంటోనీ, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల సంబురాలు.. బోనమెత్తిన కాకతీయ పాఠశాల చిన్నారులు



**తుర్కయంజాల్-నేటి ప్రభాతసూర్య:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల వేడుకలు తుర్కయంజాల్ లోని కాకతీయ పాఠశాలలో శనివారం నేత్ర పర్వంగా హెూరెత్తాయి. బోనంను సంప్రదాయకరంగా తయారు చేసి, బోనాలతో పాఠశాల విద్యార్థులు అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారి, పోతురాజు వేషధారణలతో విద్యార్థులు కనువిందు చేశారు. విద్యార్థులు విద్యార్థినిలు చీరకట్టు సాంప్రదాయ దుస్తులలో బోనాల సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమ తమ ఇండ్లలలో బోనాలు తయారు చేసుకొని వచ్చిన విద్యార్థినిలు పురవీధుల్లో సాంప్రదాయ నృత్యాలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి వేషధారణలతో, పోతురాజు వేషధారణలతో విద్యార్థిని విద్యార్థులు ఈ ఊరేగింపులో అగ్రభాగాన ఉండి కనువిందు చేశారు.
అనంతరం బోనాలను సమీప అమ్మవారి ఆలయంలో మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బి. పావని మాట్లా డుతూ.. తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు విశిష్టమైన స్థానంతో పాటు కట్టు, బొట్టు, ఆచార వ్యవహారా లతో మహెూన్నత స్థానం ఉందన్నారు. ఆషాడ మాసం, శ్రావణ మాసాలలో తెలంగాణ అంతట బోనాల సంబురాలతో మురిసిపోతున్నాయని పేర్కొన్నారు. పాఠశాల విద్యా ర్థులలో బోనాల విశిష్టతను తెలియజేసేందుకు పాఠశాలలో ప్రతి సంవత్సరం బోనాల సంబురాలని జరుపుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. వినిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నారం గ్రామంలో రూ.20కే ఇన్సూరెన్స్ అవగాహన



**మందమర్రి, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో నేడు ఉపాధి హామీ విభాగం ఈసీ మధు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు రూ.20కే లభ్యమయ్యే ప్రాణ భీమా యోజన పై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకవేళ అనుకోకుండా మరణం సంభవించినా, ఇన్సూరెన్స్ పాలసీ ఉన్న వారికి రూ.2 లక్షల పరిహారం లభిస్తుందని వివరించారు. పాలసీ కోసం ప్రతి ఒక్కరూ పోస్టాఫీసు లేదా బ్యాంకు ద్వారా కేవలం రూ.20 మాత్రమే చెల్లించి పాలసీ తీసుకోవాలని సూచించారు. పాలసీకి కాల పరిమితి ఒక్క సంవత్సరం మాత్రమేనని పేర్కొన్నారు.అవగాహన కార్యక్రమంలోపలువురుగ్రామస్తులు పాల్గొన్నారు. అధికారుల సమక్షంలో ప్రజలు తమ పేర్లను నమోదు చేసుకుంటూ ఆసక్తిని చూపారు.

## క్షయ వ్యాధి నిర్మూలన కోసం ఉచిత వైద్య శిబిరం



**మంచిర్యాల జిల్లా.రామకృష్ణాపూర్, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని విఆర్‌కేపూర్ సబ్‌సెంటర్ పరిధిలో, శనివారం ఉదయం సింగరేణి కమిటీ హాల్లో క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, క్షయ వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, నివారణ పద్ధతులపై వివరించారు. వైద్య బృందం ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేశారు. శిబిరంలో విఆర్ కేబుల్ సబ్‌సెంటర్ సిబ్బంది, దీపక్ నగర్, కళ్యాణఖని వైద్య సిబ్బంది, టీవీ సూపర్వైజర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలు ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంచడమే కాకుండా, ప్రజలకు నేరుగా వైద్య సేవలు అందించడంలో దోహదపడతాయి.

## మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లు చెల్లించాలంటూ కలెక్టరేట్ ఎదుట ఆందోళన




**మంచిర్యాల, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో పెండింగ్ బిల్లుల చెల్లింపు కోసం కార్మికులు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు నినాదాలు చేస్తూ ప్రభుత్వ ధోరణిని నిరసించారు.ఈ ఆందోళనలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆశయ్య మాట్లాడుతూ, “మధ్యాహ్న భోజన కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తోంది. కనీస వేతనాలు ఇవ్వకుండా అప్పుల పాలవుతున్న కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు” అని అన్నారు.అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే తమ వైఖరి మార్చుకొని పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, కార్మికులకు గౌరవవేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## భయంతో సెక్యూరిటీ గార్డ్స్ విధులు

**మందమర్రి, జూలై 19 (నేటి ప్రభాత సూర్య ప్రతినిధి):**
ఏరియాలోని రెండు సోలార్ పవర్ ప్లాంట్లలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాత్రివేళల్లో విధులు నిర్వహించాల్సిన పరిస్థితి ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
పాములు, తేళ్ల ఉనికి వల్ల భయం నెలకొని ఉండగా, 200 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న రెండు ప్లాంట్లలో కేవలం ఆరుగురు గార్డ్స్ విధులు నిర్వహించడం తమకు శారీరకంగా, మానసికంగా భారంగా మారిందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ భద్రతకోసం తగిన సంఖ్యలో సిబ్బంది నియమించాలని, రాత్రి సమయంలో సురక్షిత వాతావరణం కల్పించాలన్నదే తమ వినతి అని వారు స్పష్టం చేశారు. తమ సమస్యలను సంబంధిత అధికారి, ఏరియా జీఎం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784

# క్రీడారంగం

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'జాతీయ క్రీడా పాలన బిల్లు

**పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు**

సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్? క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్? రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్?లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చరుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు. 2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్?లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్?ఎస్?ఎఫ్?లు గుర్తింపు ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే



ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది.

## ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?




మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్?పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్?లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది.బంగ్లాదేశ్?లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్?తో భారత్ వన్డే, టీ20 సిరీస్?లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్?పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్?పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు.


## మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా?



భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జులై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు.ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు.మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు.భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2-1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు.

## రామాయణలో పనిచేయడం గర్వంగా ఉంది

**హన్స్ జిమ్మర్‌తో కలసి సంగీతం అందిస్తున్న రహమాన్**





నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్టర్న్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

నేటి ప్రభాత
సూర్య
జాతీయ తెలుగు దిన పత్రిక
TGTEL/25/A0784


# సినిమా

## నటుడు ఫిష్ వెంకటేశ్ కన్నుమూత




టాలీవుడ్‌లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రముఖ టాలీవుడ్ నటుడు, కమెడియన్ ఫిష్ వెంకట్(53) కన్ను మూశారు. కొద్ది రోజుల క్రితమే ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఆయన కోలుకోలేక తుదిశ్వాస విడిచారు. కిడ్నీ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చేరారు. ఆయన మరణవార్త విన్న సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియాలో సంతాపం వ్యక్తం చేస్తున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు ఫిష్ వెంకట్ చికిత్సకు ఆర్థికసాయం అందించారు. తెలుగులో పలు చిత్రాల్లో ఫిష్ వెంకట్ నటించారు.

## ట్రైలర్ చూస్తే..ట్రోల్స్ చేసేవాళ్లు ఔట్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా, త్రిష హీరోయిన్‌గా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక ఫాంటసీ ఎంటర్టైనర్ 'విశ్వంభర' పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. 2023 దసరా సందర్భంగా విడుదలైన గ్లింప్స్‌కు మిక్స్‌డ్ స్పందన రాగా, కొన్ని ట్రోల్స్ కూడా వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈసారి, అదే గ్లింప్స్‌ను టార్గెట్ చేసిన ట్రోల్స్‌కి గట్టి సమాధానం ఇవ్వబోతున్నాడట దర్శకుడు వశిష్ఠ. తాజా ఇంటర్వ్యూలో వశిష్ఠ మాట్లాడుతూ.. గతంలో ట్రోల్స్ ఎలా వచ్చాయో తెలుసు. కానీ ఈసారి ట్రైలర్ చూస్తే ట్రోల్స్ చేసిన వాళ్లే మెచ్చుకుంటారు. సినిమా ఫీల్, గ్రాండియర్, కాన్సెప్ట్ అన్నీ కలిపి చూపించబోతున్నాం అని చెప్పారు. అయితే మొదటి నుంచి కూడా విశ్వంభర.. 'జగదేక వీరుడు అతిలోక సుందరి' తరహాలో ఉంటుందని వార్తలు వచ్చాయి. దీంతో వశిష్ఠ ఈ వార్త పై కూడా స్పందించారు.. 'మనకు మొత్తం 14 లోకాలు ఉంటాయి. కింద 7 ఉండగా.. పైన 7 ఉంటాయి. స్వర్గం, పాతాళం, యమలోకం.. ఇలా వీటన్నింటికీ మెయిన్ లోకం సత్యలోకం.. అదే బ్రహ్మ లోకం. ఇప్పటివరకు చాలా మంది డైరెక్టర్స్ తమకు నచ్చిన పద్ధతిలో నచ్చిన లోకాన్ని చూపించారు. కానీ నేను ఇప్పుడు సత్యలోకానికి చూపించబోతున్నాను.విశ్వం మొత్తాన్ని భరించేదే విశ్వంభర.అక్కడ ఉన్న హీరోయిన్ కోసం హీరో 14 లోకాలు దాటి వెళ్తాడు. ఆ సత్యలోకం నుంచి హీరోయిన్‌ను హీరో ఎలా కిందకు తీసుకొచ్చాడు అనేది కథ' అని చెప్పుకొచ్చాడు. ప్రజంట్ ఈ వార్త కూడా వైరల్ అవుతుంది.




## 21న శిల్పకళావేదికలో హరిహర వీరమల్లు ప్రీ రిలీజ్ వేడుకలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు పార్ట్ 1జూలై 24న థియేటర్లలో విడుదలకు సిద్ధం అయ్యింది. పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో జ్యోతి క్రిష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన ప్రతిష్టాత్మక చిత్రం ఈ సినిమా విడుదలకు ఎట్టకేలకు సమయం దగ్గరపడింది. ఈ భారీ పాన్ ఇండియా చిత్రాన్ని జూలై 24న తెలుగు, తమిళం, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేయబోతున్నారు చిత్ర బృందం.ఇక సినిమాపై ఉన్న హైప్ నేపథ్యంలో.. నిర్మాత ఏఎం రత్నం ఒక పెద్ద సర్ప్రైజ్ ప్రకటించారు. జూలై 23 రాత్రి 9:30 గంటలకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రీమియర్ షోలు నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తున్నట్టు- తెలిపారు. ఇందుకోసం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాల అనుమతులు, అలాగే టికెట్ ధరల పెంపు కోసం కూడా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సినిమా విడుదలకు ముందు జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీరిలీజ్ ఈవెంట్ ఘనంగా జరగనుందని తెలిపారు. అంతేకాకుండా ఈ వేడుకకు ఎస్ఎస్ రాజమౌళి, త్రివిక్రమ్ శ్రీనివాస్, కర్ణాటక మంత్రి ఈశ్వర్ ఖండ్రే, అలాగే మరికొందరు ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అభిమానులు, పరిశ్రమలో అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ సినిమాపై హైప్‌ను మరింత పెంచనుందని ఆయన అన్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్‌తో పాటు- నిధి అగర్వాల్, బాబీ డోయల్, సత్యరాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ. దయాకర్ రావు నిర్మించిన ఈ చిత్రానికి సంగీతాన్ని ఎమ్.ఎమ్. కీరవాణి అందించారు. ఈ సినిమాతో పవన్ కల్యాణ్ మళ్లీ తెరపై దర్శనమివ్వబోతుండటంతో అభిమానుల్లో ఉత్సాహం తారాస్థాయికి చేరింది.

Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510. Editor: Polagoni Rajesh, epaper. www.prabhatha suryaa.com. Email. Prabhatasurya838 @gmail.com. PRGI REG NO.TGTEL/25/A0784.